
# నిర్ణయాత్మక శక్తి బీసీలదే..

## కాసాని గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

### కాంగ్రెస్‌కు బీసీలు బుద్ధి చెప్పాలి



చేవెళ్లలో బీసీలదే నిర్ణయాత్మక శక్తి అని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీలోని కుల సమూహాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా చాటాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బీసీలపై వివక్ష చూపుతూ వస్తున్నదని, అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగానూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని బీసీ నేతలు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. కాసానికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించారని నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నేతలు స్పష్టం చేశారు. *- రంగారెడ్డి, మే 5 (నమస్తే తెలంగాణ)*

### కాసానితోనే సమస్యలు పరిష్కారం



పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుతాం. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీలుగా గెలుపొందిన ఇద్దరు నాయకులు సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీల్లోకి వెళ్లి ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కాసానితోనే బీసీల సమస్యలు పరిష్కారం.

*- కావలి గోపాల్ ముదిరాజ్, సోలిపేట్(షాబాద్)*

### బీసీ నాయకుడికే ఓటు వేయాలి



బీఆర్ఎస్ పార్టీలో 50శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి అనేక అభివృద్ధి పనులు చేశారు. బీసీలంతా ఆలోచించి బీసీ నాయకుడికే ఓటు వేయాలి. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలి.

*- ఈదుల కృష్ణగౌడ్, బీసీనేత, నాగరగూడ(షాబాద్)*

### కాసానితోనే బీసీల అభ్యున్నతి..



కాసాని జ్ఞానేశ్వర్‌తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం ఇందుకు నిదర్శనం. బీసీలను అణచివేయాలని కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలను ఈ ఎన్నికల్లో ఓడించాలి. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

*- అనంతయ్య ముదిరాజ్, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, గ్రామం సంగెం కుర్దు*

### బీసీల బలోపేతానికి కాసాని కృషి..



బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. అగ్ర వర్ణాల రాజకీయ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి. కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తాడు. బీసీలను అవమాన పర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఓటుతో సమాధానం చెబుతాం. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపుతాం. బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిస్తాం.

*- మంత్రి వెంకటయ్య, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దేవనూర్, యాలాల*

### కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి



చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. బీసీలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు, బడుగు బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి బీసీల సత్తాను చాటుదాం.

*- పి.అనంతయ్య, మత్స్య సహకార సంఘం నాయకుడు, ముజాహిద్‌పూర్, కులకచర్ల మండలం*

### పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపించాలి



బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరింది. రాష్ట్రంలోని బీసీ కులాలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌తోనే సాధ్యం. బీసీలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాసానికి ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలి. లోక్‌సభలో బీసీల గొంతు వినిపించేందుకు ప్రజలు ఆలోచించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలింపిచుకోవాలి. *- మఠం రాజశేఖర్, మందిపల్, కులకచర్ల*

### బీసీలు ఏకం కావాలి..



బీసీలం ఏకం కావాలి. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధిస్తాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీలపై గౌరవం ఉంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసానికి ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆ గౌరవాన్ని కాపాడుకుందాం. బీసీలందరినీ కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తాం. కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని కాసానిని గెలిపిస్తాం.

*- శశికుమార్, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు*

### కాసాని గెలుపు కోసం కృషి చేద్దాం..



కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీల్లో ఉన్న కులాలను ఏకం చేస్తాం. చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. 93 కులాలను ఏకం చేసి బీసీల ఐక్యత కోసం, బీసీలు రాజ్యాధికారం వైపు నడువాలి. బీసీలను అణచివేసేలా మాట్లాడే వారికి తగిన బుద్ధి చెబుతాం. బీసీల ఆత్మగౌరవాన్ని అహంకార పరులకు తాకట్టు పెట్టొద్దు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయం.

*- నాగేశ్, యాదవ సంఘం నాయకుడు*

### బీసీల ఐక్యతతోనే హక్కులు సాధిస్తాం..



బీసీలంతా ఐక్యతతోనే మన హక్కులను సాధించుకోగలం. చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని సత్తాచాటుదాం. కాంగ్రెస్ నాయకులు బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని గెలిచి చూపించాలని సవాల్ విసరడం హేయమైన చర్య. దీన్ని తిప్పికొట్టేందుకు బీసీలంతా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని తగిన గుణపాఠం చెప్పాలి.

*- సుమన్‌గౌడ్, బండ్లగూడ*

### ఐక్యతతో ఓటు వేయాలి



బీసీల ముద్దుబిడ్డగా, ఉద్యమ నాయకుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. అలాంటి నేతకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ టికెట్ కేటాయించడం ఆనందంగా ఉంది. ఐక్యతతో బీసీలమంతా కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. కాసాని జ్ఞానేశ్వర్‌తోనే అభివృద్ధి.

*-వెంకటేశ్, బండ్లగూడ*

### బీసీ నాయకుడినే గెలిపిస్తాం



బీసీలు రాజకీయాలకతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలు అందరూ ఐక్యతతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్న చూపు చూసున్నది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెబుతాం.

*- వెంకట్, మాదాపూర్*

### బీసీలను చిన్న చూపు చూస్తే ఊరుకోం..



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల అందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్న చూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. బీసీ నాయకుడు కాసానికి పూర్తి మద్దతు తెలిపి గెలిపించుకుంటాం.

*- జీవన్, హఫీజ్‌పేట్*

# కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిద్దామని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో కాసానికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసానికి మద్దతుగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కారు గుర్తుకు ఓటువేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా కాలక్షేపం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



గోకుల్ ప్లాట్స్‌లో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ నాయకులు

## గెలిపించుకుందాం...


మియాపూర్ , మే 5 : చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకుని పార్లమెంట్‌కు పంపాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరే టర్ నార్నె శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. చేవెళ్లపై మూడోసారి ఎగిరేది బీఆర్ఎస్ జెండాయే నన్నారు. కాసానికి మద్దతుగా డివిజన్ పరిధిలోని భాగ్యనగర్‌లో పార్టీ శ్రేణులతో కార్పొరేటర్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే చేవెళ్ల విశేష అభివృద్ధికి నోచుకున్నదన్నారు.

- బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వివేకానందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, పార్టీ డివిజన్ అధ్యక్షు డు సంజీవరెడ్డి, గొట్టి ముక్కల పెద్ద భాస్కర్‌రావు , నేత నాయినేని చంద్రకాంత్ రావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం డివిజన్ పరిధిలోని బూత్ కమి టీ ప్రతినిధులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ప్రజలకు వివరించి.. బీఆర్ఎస్ హయాంలో నమోదైన ప్రగతిని తెలియజేయాలని కోరా రు. కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.






హైదర్‌నగర్ డివిజన్, భాగ్యనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు



వివేకానందనగర్ డివిజన్ బూత్ కమిటీ ప్రతినిధుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, చంద్రకాంత్

**మహారాజా శ్రీ రాజంపేట సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు**
**I.P. No. 15/2018**
గాడిరాజు యానాది రాజు తండ్రి వెంకట రాజు, 50 సంవత్సరములు, హిందూ, వ్యాపారము, D.No. 8/47-C సాయి నగర్, రాజంపేట టౌన్ & మండలం, Y.S.R జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా
**..పిటిషనర్**
Vs
కొండూరు రామా దేవి భర్త వాసుదేవ రాజ 55 సంవత్సరములు హిందూ, గృహిణి, రాజంపేట టౌన్ & మండలం, ప్రస్తుతం E.W.S D.No. 406 KPHB Colony, హైదరాబాద్ Cell No. 7702900326.
**..రెస్పాండెంట్ No.2**
**రెస్పాండెంట్ No.2 నోటీసు**
పిటిషనర్ పై కోర్టు నందు నీ పైన Insolvent కోరుచు పిటిషన్ దాఖలు చేసియున్నారు. మీకు కోర్టు ద్వారా నోటీసు పంపినను మీరు తీసుకోనందున మీరు కోర్టుకు హాజరగు నిమిత్తము 25.06.2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరు కావలెను లేనియెడల మీ పైన పరోక్షముగా తీర్మానించబడునని తెలపడమైనది.
**(By order of the Court)**
**సం/- దాసరి నరసింహులు**
అడ్వకేట్,
నందలూరు,
**Ph: 8330959586**

**PUBLIC NOTICE**
Notice is given to Public at large that my Client Dt. K.G. Radhamani D/O. Late Govinda Panicker, R/o. Plot No.60, Subhashnagar, Jeedimetla Hyderabad is the absolute owner and possessor of Flat No.402 Survey No.246, 1050 Sft. Subashnagar, Jeedimetla, Hyderabad bounded by N: Corridor, S: Open to Sky, E: Flat No.401, W: Open to sky, having purchased from Mrs. Mishri Devi savarmal Saini, w/o. Savarmal Chetaram Saini, vide Regd. Doc. No .9076 of 2011, Registered at SRO Medchal Malkajgiri District.
My Client states that while she was in transit from cherukupally Colony, the above said Registered Sale Deed No. 9076/2011 misplaced/ lost. Despite best efforts she could not trace the same. For which on 30.03.2024, she made a complaint before Jeedimetla Police Station vide acknowledgement No. 3241154365123 but the same was not traced.
Through this Public Notice, I am hereby calling upon that if any person (s), Banks, Financial Institutions, are having any rights Titles, interests, claims or objections in respect of said property or any part there of covered under the above lost document i.e., Regd. Sale Deed No.9076/2011, are hereby required to make their objections or claims in writing together with supporting documents to the undersigned at my Office address given below within 15 days from the date of hereof, otherwise the said property will be treated as free from encumberances and if no objections or claims are made against the said property and the lost document, she proceed further at her discretion.
Hyderabad, 06.05.2024
**Sd/- TVN SIVARAMAKRISHNA,**
Advocate, Office / Residence: 8-194/1 Prasoonanagar, Chintal, Hyd- 500054.
Cell: 9848617820

# చేవెళ్ల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

## నేటి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేద్దాం.. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్ , మే 5 : చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సోమవారం చేపడుతున్న రోడ్ షోను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్‌టీవో కార్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు కేటీఆర్ రోడ్‌షోను నిర్వహించనున్నట్లు.. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. కేటీఆర్ రోడ్ షో నేపథ్యంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, రంగారావుతోపాటు పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం తన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై మూడోసారి ఎగిరేది గులాబీ జెండాయేనని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని , కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారని, పార్టీ శ్రేణులు మరింతగా కష్టపడి కాసానికి అధిక మెజార్టీ అందించాలని కోరారు. బీసీల సంక్షేమం కోసం తొలి సీఎం కేసీఆర్ విశేష కృషి చేశారన్నారు.కార్యక్రమంలో పార్టీ నేతలు మోహన్ , రవీందర్ , గణేశ్, సంజీవరెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, గౌతం , కిరణ్, లక్ష్మీ నారాయణ, రాజేందర్, హరీష్‌రావు, గంగాధర్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, మో హన్, సత్య నారాయణ, చాంద్, అక్బర్ , బా లరాజు, కాశీనాథ్, రామకృష్ణ ,చంద్రిక పాల్గొన్నారు.



కార్పొరేటర్లు , పార్టీ శ్రేణులతో సమావేశమైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

# బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం..

## మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5 : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్, హెచ్ఐఎల్ కాలనీ, పూల బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కాసానిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే.. ఒక్క రోజు కూడా కూకట్‌పల్లికి రాలేదని, ఇక్కడి ప్రజల కష్టాలను పట్టించుకోలేదన్నారు. మళ్లీ అలాంటి తప్పు చేయొద్దని, ప్రజలను అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించుకోవాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, విష్ణు, సంతోష్ ఉన్నారు.

***నిజాంపేట్‌లో ..***

దుండిగల్, మే 5 : మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 22వ డివిజన్ పరిధిలోని సర్వేపల్లి రాధాకృష్ణాపార్కు, ఆర్మనిసాయివిహార్, సాయివిష్నేశ్వర, ఆదిత్యద్వారాకామయి, స్క్వేర్‌రాంనివాస్, శ్రీగాయత్రినివాస్, తదితర అపార్టుమెంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ మాధవి, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

***రాగిడి గెలుపే లక్ష్యం***

బాలానగర్ , మే 5 : మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆదివారం డివిజన్ పరిధిలోని యాదవ రెడ్డికాలనీ, బృందావన్‌కాలనీల్లో పర్యటించి కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ.. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు రాజ్, శ్రీధర్ యాదవ్, ఎల్లయ్య యాదవ్, నర్సింహ, ఆనంద్, మీన, అనిల్, ఆంజనేయులు, రవి, వీరేశ్, నాయకులు పాల్గొన్నారు.

***గెలిపించాలి..***

మూసాపేట, మే 5: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని జనతానగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు, వెంకటస్వామి, జైరాజ్, అరుణ్, సతీశ్, రమేశ్, అర్జున్, మధు, మంగ మ్మ, శిరీష, రాజు పాల్గొన్నారు.



ఓల్డ్‌బోయిన్‌పల్లి, యాదవరెడ్డికాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



## పరామర్శ..

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5 : కేపీహెచ్‌బీ కాలనీ, 3వ ఫేజ్‌లో ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త రామును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీష్‌అరోరా, పాతూరి గోపి, రాజేష్ రాయ్, వలవలనాయుడు, రాచకొండ భాస్కర్‌నాయిలు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం



గోపాల్(ఫైల్)

కుత్బుల్లాపూర్, మే 5 : ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన కొమ్ము గోపాల్ ..ఏప్రిల్ 30న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అవగాహన..

కుత్బుల్లాపూర్,మే 5: దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు, చురుకైన విధానంపై చర్చించారు. అనంతరం ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ చౌదరి తన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి , కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సంతోష్‌కుమార్‌పాత్ర, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు అవసరం

మాదాపూర్, మే 5: ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును సాధించడంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ప్రధాన పాత్రను పోశిస్తాయని, దేశంలో బలమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు అవసరనమని ఏఐజీ దవాఖాన వైస్ చైర్మన్, డాక్టర్ పీవీఎస్ రాజు అన్నారు. కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన రోటరి ట్రోలిఫిక్స్ డయా గ్నోస్టిక్స్ సెంటర్‌ను ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు, డాక్టర్ గుల్లపలి ఎన్ రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, నిమ్స్ మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ దాసరి ప్రసాద్ రావు, సీఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, రోటరి క్లబ్ ఆఫ్ హైదరాబాద్, డెక్కన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, అధ్యక్షుడు అనిల్ రాంచెందని, సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, డాక్టర్ కె. నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం డైరెక్టర్, డాక్టర్ కె. రజినీ, హెల్త్ కమిటీ సభ్యులు రంగారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, డెక్కన్ ప్రధాన కార్యదర్శి మీర్ ముర్తుజా, అలీ, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నిషిత నాయక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన హోం ఓటింగ్

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్

మియాపూర్ , మే 5 : ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టి హోం ఓటింగ్ ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. కాగా.. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈనెల 8 వరకు కొనసాగనున్నది. ఈ నెల 3న ఈ రెండు ఓటింగ్ ప్రక్రియలు ప్రారంభం కాగా..హోం ఓటింగ్ మూడు రోజుల పాటు...పోస్టల్ బ్యాలెట్ మరో మూడు రోజుల పాటు కొనసాగనున్నది. నియోజకవర్గంలో 8 బృందాలు హోం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాయి. నియోజకవర్గ ఏఆర్‌వో స్నేహ శబరీష్ హోం ఓటింగ్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను తనిఖీ చేశారు.

## ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5 : జగద్గురు శ్రీఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్, ఆది శంకరాచార్య భక్త మండలి చైర్మన్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. శ్రీ ఆదిశంకరాచార్య భక్తమండలి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని విజయదుర్గ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించనున్న ఆదిశంక రాచార్య జయంతి మహోత్సవాల గోడపత్రికను భక్త మండలి ప్రెసిడెంట్ ఎం.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బీసీ శేఖర్‌రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 8 నుంచి 12 వరకు జరిగే ఈ వేడుకల్లో ప్రజలందరూ భాగస్తులు కావాలని కోరారు. అలా గే.. ఈనెల 12న కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని సిద్ధి వినాయక ఆలయంలో శంకరజయంతి సందర్భంగా వేద పండితులచే అర్చన అష్టోత్తర స్తుతి, చతుర్వే దపఠనం, జగద్గురు వైభవంపై రామ్‌సింగ్ సందేశం ఉంటుందన్నారు.

**PUBLIC NOTICE**
The General Public is here by informed that, My client Sri. M. RAMAKRISHNA S/o Sri M.Kutumba Rao, Aged:66 yrs, Occ: Business, R/o C601, Jayabheri The Summit, Narsingi, Beside Jayabheri ThePeak, Gachibowli, K.V.Ranga reddy District, Telangana 500 032, intended to purchase the following property from its vendors the details are as follows:
**SCHEDULE OF PROPERTY**
All that, the Plot No. 7 admeasuring 300 Sq.Yds, Plot No. 8 admeasuring 300 Sq.Yds, Plot No. 9 admeasuring 338.7 SqYds, and Plot No. 10 admeasuring 341 Sq.Yds, totaling 1279.7 Sq.Yds, in Sy. Nos. 369, 375, 377 and part of Sy. Nos. 367 and 368, situated at Nallagandla Village, Serilingampally Mandal, and Municipality, Ranga Reddy District, Telangana state and bounded by: **Boundaries for Plot No. 7** North: Plot No. 6, South: Plot No. 8, East: 60' Wide Road, West: Plot No. 22. **Boundaries for Plot No. 8** North: Plot No. 7, South: Plot No. 9, East: 60' Wide Road, West: Plot No. 21. **Boundaries for Plot No. 9** North: Plot No. 8, South: Plot No. 10, East: 60' Wide Road, West: Plot No. 20. **Boundaries for Plot No. 10** North: Plot No. 9, South: 40' wide road, East: Proposed 60' Wide Road, West: Plot No. 19. NOTICE is hereby given to All persons, including any individual, A Hindu undivided family, a company, Banks, Financial Institution(s), Non Banking Financial Institution(s), A Firm, an association of persons or a Body of individuals, whether incorporated or not, Lenders and/or Creditors, having any objection, claim, right, Title and/or Interest in respect of above said schedule property, or any part or any portion, thereof by way of Sale, Memorandum of Understanding, Exchange, Mortgage, Pledge, Gift, Trust, Inheritance, Succession, Possession, Lease, Tenancy, Maintenance, easement, License, Bequeath, Bequest, Share, Assignment, Decree or order of any court of law, Attachment, Developmental Rights, Right of Way, reservation, Agreement, commitment or otherwise, or demand of any nature whatsoever, to inform the same in writing, supported with the documents to the undersigned, with in a period of 15 (fifteen) days from the date of this notice, failing which, the Claim or Claims, if any of such person or persons, shall be considered to have been waited and/or abandoned.
Sd/- **YADDANAPUDI SIVA GOPAL,** Advocate
1-9-279/3/1, Plot No. 112, Lalitanagar, Ramnagar Gundu, Hyderabad -044, Cell:9440470639/7989096782.